# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
## నెల్లూరు జిల్లా

## పోలీసుల ఆరోగ్యం కోసం యాప్:ఎస్పీ

**విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:** పోలీసుల ఆరోగ్యం కోసం యాప్జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై ఎస్పీ సిహెచ్ విజయరావు ప్రత్యేక దృష్టి సారించారు.ఆరోగ్య పరమైన విషయాలపై అవగాహన కల్పించడంతో పాటు సమస్య వచ్చినప్పుడు తక్షణ పరిష్కారం కోసం ఓ యాప్ అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. త్వరలోనే ఈ యాప్ ను అందుబాటులోకి తేనున్నారు.నాలుగు రోజుల క్రితం ఆత్మకూరు సీఐ విధినిర్వహణలోనే గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు.

## ఎన్ని అడ్డంకులు ఎదురైనా మా భూములు స్వాధించుకుంటాం

**విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:** నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో నెల్లూరు రూరల్ కు సంబంధించిన రెవెన్యూ సమస్యల మీదా ప్రత్యేక గ్రీవెన్స్ లో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ని కలిసి అంబాపురం నవాజ్ ఖాన్‌పేట భూములు మీదా వివరణ ఇచ్చిన తరువాతా సర్వే చేయాలనీ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.పోలీసులు కలెక్టర్ కార్యాలయంలో నిరసనకారులను ప్రవేశించకుండా అడ్డగించారు. నెల్లూరు కొత్తూరు అంబాపురంలో నవాజ్ ఖాన్ పేటలో ఉన్న భూములు ముస్లిం మైనారిటీలకు సంబంధించినది. బ్రిటీష్ ప్రభుత్వం 1923 చట్టం ప్రకారం ఈ భూములు ముస్లిం మైనారిటీలకు సంబంధించినది అని రికార్డ్ చేయడం జరిగింది. దఫ్రంట్ ఆఫ్షెంట్మీ ఆర్ద్ 1951సంవత్సరములోసెప్టెంబర్1వ తేదీన మద్రాస్ ప్రభుత్వంలోఈ భూములు ముస్లిం మైనారిటీల భూములు అని గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇంకొకసారి 1960 సంవత్సరంలో అక్టోబర్ 16 వ తేదీన ప్రభుత్వమూ గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది.100 సంవత్సరాలుగా దీని చరిత్ర ఉంది. ఈ భూములు ముస్లిం మైనారిటీలకు సంబంధించినది అని పూర్తిగా నిర్ధారించారు. 2008 లో ఈ భూములు మైనారిటీల సంక్షేమం కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. అనేక సార్లు ఈ భూములు అన్యాక్రాంతం చేసేదాన్ని దుర్మార్గులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. మరి ఇన్ని రికార్డులు ఉన్నా తరువాత ఈ భూములు వదిలేది లేదు ఎన్ని అడ్డంకులు సృష్టించినా త్యాగాలు చేసి మా భూములు మేము స్వాధించు కుంటాము. మొహమ్మద్ జియాఉల్ హక్ అధ్యక్షులు, ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్మౌలానా అబ్దుల్ అజీజ్ , ఇన్ సాఫ్ అజీజ్ అహమద్, కాంగ్రెస్ అల్లావుద్దీన్, షాహుల్ , గౌస్ బాషా,రెహ్మాన్, షఫీ, రఫీ , హఫీజ్ఉల్లా, ముజాహిద్, ముజీబ్ , జమీర్, నజీర్, షబ్బీర్, షఫీ స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సచివాలయానికి తాళం వేసిన సర్పంచ్

**విశాలాంధ్ర - ఉలవపాడు :** మండలంలోని ఆత్మకూరు సర్పంచ్. నాలం గోవిందమ్మ శుక్రవారం గ్రామపంచాయతీ సచివాలయానికి తాళం వేయించారు. సచివాలయంతో పాటు రైతు భరోసా కేంద్రానికి కూడా తాళం వేశారు గ్రామపంచాయతీలో ప్రభుత్వ పథకాల అమలు వివరాలను తనకు తెలియజేయడం లేదనే ఆగ్రహంతో సర్పంచ్ ఈ పని చేయించారు. గోవిందమ్మ దళిత మహిళ. తెలుగుదేశం పార్టీ మద్దతు సర్పంచ్‌గా గెలిచారు. ఆత్మకూరు గ్రామపంచాయతీకి వ్యవసాయ శాఖ ఇటీవల 15 లక్షల రూపాయల విలువ గల సబ్సిడీ ట్రాక్టర్లను ఇతర సేద్య పరికరాలను మంజూరు చేశారు. అవన్నీ శుక్రవారం ఉదయం గ్రామపంచాయతీ సచివాలయానికి ఈ పనిముట్లను రుణాలు ఇచ్చే బ్యాంక్ అధికారులు తనిఖీ చేసిన తర్వాత లబ్ధిదారులైన రైతులకు పంపిణీ చేయాలి. అయితే ఈ సబ్సిడీ పరికరాల విషయం అధికారులు ముందుగా సర్పంచ్‌కు చెప్పలేదు. పరికరాలు గ్రామపంచాయతీకి వచ్చేవరకు తనకు సమాచారం లేకపోవడంతో సర్పంచ్ ఆగ్రహించారు. గ్రామ సచివాలయానికి రైతుబంధు కేంద్రానికి తాళాలు వేసి అధికారులను లోపలకి పోనివ్వలేదు. విషయం తెలుసుకున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి చెంచమ్మ, మండల వ్యవసాయ అధికారి తిరుమల జ్యోతి వెంటనే ఆత్మకూరు వెళ్లారు. సర్పంచ్ గోవిందమ్మకు సర్ది చెప్పారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమానికి మిమ్మల్ని తప్పక ఆహ్వానిస్తామని అధికారులు సర్పంచ్‌కు చెప్పారు. సచివాలయ సిబ్బంది తనకు ఏ విషయం చెప్పటం లేదని అధికారులకు సర్పంచ్ ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత గ్రామ సచివాలయానికి రైతు భరోసా కేంద్రానికి వేసిన తాళాలను తొలగించారు.

## దేవస్థానం ప్రాంగణంలో దుర్గంధం వెదజల్లుతున్న వ్యర్థాలు

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి మూడవ తేదీ నుండి 8వతేదీవరకు నిర్వహించారు. అయిత ే్ బ్రహ్మోత్సవాలలో విక్రయించిన చెరకుల వ్యర్థాలను తొలగించక పోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు కుళ్ళిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. సమీపంలోని రైతులు వరి ధాన్యం ఆరబోసుకోవడం నివాసగృహాలు ఉండడంతో దుర్గంధంతో తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. ప్రతి శుక్ర, శనివారాలలో విశేష సంఖ్యలో భక్తులు దేవస్థానానికి వస్తుంటారు. ఇకనైనా దేవస్థానం పాలకమండలి గ్రామపంచాయతీ అధికారులు తక్షణం చెత్తను తొలగించే విషయమై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

## ఘనంగా సరస్వతీ పూజ

**విశాలాంధ్ర-మర్రిపాడు:** మర్రిపాడు మండలం చుంచులూరు ఉన్నత పాఠశాలలో సరస్వతీ పూజ మరియు పాఠశాల వార్షికోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.కీ.శే. దువ్వూరు రామ్మోహన్ జ్ఞాపకార్థం వారి సతీమణి భవాని మరియు కుమారులు సురేష్,మల్లికార్జున్ వారి కుటుంబ సభ్యుల దాతృత్వంతో సరస్వతి పూజ కార్యక్రమం, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు భోజన కార్యక్రమం మరియు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ సరస్వతి దేవి అనుగ్రహంతో పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.చుంచులూరులో దాతలకు కొదవలేదని,దాతలు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలకు సహకరిస్తున్న దాతలను ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్య,విశ్రాంత ఉపాధ్యాయురాలు కంచి అరుణ,దువ్వూరు భవాని, కలిశెట్టి రాజేంద్రకుమార్,తంగేడుపల్లి సుబ్బయ్య,పాఠశాల ఉపాధ్యాయులు కార్యావుల రమణయ్య, అశోక్, ఎవతి,వెంకట రెడ్డి, మురళీకృష్ణ, రబ్బానీ, సురేంద్ర, మాధవరావు, ఓబయ్య, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-కావలి: గురువారం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు శుక్రవారం పరిశీలించారు. కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ముంపునకు గురైన వరి పంటలను పరిశీలించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో స్థానిక రైతులతో చర్చించారు. గురువారం కురిసిన వర్షం 39 మిల్లీమీటర్లు ఉందని, కొన్ని పొలాల్లో విత్తనాలు మొలకలు వస్తుండటం పరిశీలించామని తెలిపారు. పంట నష్టం 33 శాతం కంటే ఎక్కువ ఉన్నట్లయితే రైతులకు హెక్టార్ వరి పంటకు రూ.15 వేల నష్టపరిహాన్ని నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నదని, నెలాఖరు లోపల జాబితాలు తయారు చేసి పంపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఏడిఏ కే.కన్నయ్య, వ్యవసాయ అధికారి ఏ.లలిత, వీఎఏ బలరామ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు చెమటోడ్చి పండించిన పంట నేలపాలు

**విశాలాంధ్ర -జలదంకి:** ఆరుగాలం అన్నదాతలు కష్టించి పండించిన వరి పంట అకాల వర్షాలకు మొత్తం నేలపాలై మొక్కలు వచ్చిన పరిస్థితి జలదంకి మండలంలో చోటుచేసుకుంది. పెట్టుబడులన్నీ పెట్టి తీరాపంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు రైతన్నలకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. 18వ తేదీ కురిసిన వర్షానికి వరి పైరు నేలకొరిగింది. గురువారం కురిసిన వడగళ్ల వానతో వెన్నులకు ఉన్న కొద్దిపాటి గింజలు కూడా నేలరాలి పోయాయి. బి కే అగ్రహారం గ్రామానికి చెందిన బండారు తిరుపతిరెడ్డి అనే రైతు తనకున్న 9 ఎకరాల పొలంతో పాటు దేవుడు మన్యం 10 ఎకరాలు, మరో రైతు ది 11 ఎకరాలు మొత్తం 30 ఎకరాలు సాగుబడి చేశాడు. షుగర్ లెస్ 20 ఎకరాలు, 10 ఎకరాలు నెల్లూరు మసూరా పండించారు. బయటి మార్కెట్ లో కమర్షియల్ గా అమ్ముకోవచ్చనే ఉద్దేశంతో ఈక్రాప్ చేయించలేదు. కష్టపడి పండించిన పంట మొత్తం కళ్ళముందే మొక్కలు రావడంతో ఆ రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. జలదంకి మండలంలో ఒక్క బికే అగ్రహారం గ్రామంలోనే దాదాపు నూట ఇరవై ఎకరాలకు పైగా వరి పంట ఈ పరిస్థితికి వచ్చింది. చిన్న క్రాక అన్నవరం,నాగిరెడ్డి పాలెం జలదంకి ,గమల్లపాలెం కమ్మవారిపాలెం, చామదల, జమ్మలపాలెం తదితర గ్రామాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. బ్రాహ్మణక్రాక, కమ్మవారిపాలెం, చామదల, గ్రామాలలో రైతులు ప్రతి సంవత్సరం సీఎంఆర్ కింద పండించిన పంటను అమ్ముకోవడం అలవాటు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు మార్చిలో ప్రారంభం కావడంతో పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుందామనే ఉద్దేశంతో రైతన్నలంతా ధాన్యాన్ని ఆరబోసి రాశులుగా ఉంచుకున్నారు. ఈ వర్షాలకు ఆ రైతులు పడే బాధలు వర్ణనాతీతం. రాసులు దెబ్బతినకుండా కంటికి రెప్పల కాపాడుకుంటున్నారు అయినా కూడా కొన్ని రాశులు దెబ్బతిన్నాయి. కమ్మవారి పాలెం బ్రాహ్మణక్రాక గ్రామాలలో రాశుల కిందకు నీళ్లు పోకుండా చేసేందుకు రైతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

### రైతన్నలను ఆదుకోలేని పంటల బీమా....

పంటల బీమా రైతన్నలను ఆదుకోవడం లేదని పలువురు రైతన్నలు అంటున్నారు. గతంలో కూడా పంటల బీమా కింద రైతన్నలు ప్రీమియం చెల్లించినా కూడా ఒక్క పైసా పరిహారం అందలేదని రైతన్నలు అంటున్నారు. 2018 సంవత్సరం జల వెంకీ మండలం రైతన్నలు కోటి రూపాయలకు పైగా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తే కరువు వచ్చిన ఒక్క పైసా కూడా పరిహారం అందలేదని ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకొని పంట నష్టపోయిన రైతన్నలకు అండగా నిలవాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్సీల గెలుపుతో మారిన కందుకూరు రాజకీయం

**విశాలాంధ్ర-కందుకూరు:** పట్టభద్రుల ఎన్నికలల్లో మూడు ఎమ్మెల్సీలు , ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీని టీడీపీ కైవసం చేసుకోవటంతో 2024లో టీడీపీకి ఆధికారం దక్కటం ఖాయమని టీడీపీ శ్రేణులు ధంకామోగిస్తున్నారు. 2004 నుంచి 2019 వరకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గెలుపు దక్కలేదు. ఇటీవల జరిగిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో కందుకూరు నియోజకవర్గంనకు చెందిన కంచర్ల శ్రీకాంత్ ఊహాకు అందని విధంగా గెలుపొందారు. ఆధికార పార్టీకి పై వ్యతిరేకత పెరగటంతో పట్టభద్రులు మూడు ప్రాంతాలలో టీడీపీ బలపర్చిన వ్యక్తులకు పట్టం కట్టారని టీడీపీ శ్రేణులు చెప్పతున్నారు. దీంతో సిఎం జగన్‌మోహన్ రెడ్డి పై ఉన్న వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని టీడీపీ నాయకులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2014 ఎన్నికల ముందు వరకు కందుకూరు నియోజక వర్గంలో దివి , మానుగుంట కుటుంబాల మధ్య నువా..నేనా అన్నట్లు ఉండేది. కానీ 2014 ఎన్నికలలో టీడీపీ తరుపున దివి శివరాం పోటీ చేయగా వైసీపీ తరుపున పోతుల రామారావు పోటీ చేసి గెలుపొందారు. రాజకీయ పరిస్థితుల కారణంగా 2016లో పోతుల తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటీవరకు రాజకీయాల్లో స్తబ్ధత పాటించిన మానుగుంట మహీధర్‌రెడ్డికి లైన్ క్లీయర్ అయ్యింది.దీంతో 2019 ఎన్నికలల్లో టీడీపీ తరుపున పోతుల రామారావు పోటీ చేయగా వైసీపీ తరుపున మానుగుంట మహీధర్ రెడ్డి పోటీ చేసి అఖండ విజయం సాధించారు. ఆ ఎన్నికలలో ఓటమి చెందిన పోతుల రామారావు కందుకూరు నియోజవకర్గంలో టీడీపీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. దీంతో టీడీపీ నాయకులు , కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి , పార్టీ వీడుతున్న కార్యకర్తలకు అండగా నిలవాలని వలేటివారిపాలెం మండలం బడేవారి పాలెంకు చెందిన ఇంటూరి రాజేష్, ఇంటూరి నాగేశ్వరరావులు ముందుకు వచ్చారు. ఇరువురు కందుకూరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయటానికి కృషి చేస్తున్నారు. టీడీపీ అధిష్టానం ఇంటూరి నాగేశ్వరరావు వైపు మొగ్గు చూపి ఆయనకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించింది. పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్నారు. ఆయన ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన ఎన్నికలల్లో శ్రీకాంత్ ఘన విజయం సాధించటం పట్ల తెలుగు తమ్ముళ్ళలో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయిందని వెల్లడిస్తున్నారు. పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత చురుకుగా ప్రజలోకి తీసుకుని వెళ్ళి రాబోయే ఎన్నికలలో టీడీపీ గెలుపే ధ్యేయంగా పని చేస్తామని టీడీపీ శ్రేణులు చెప్తుతున్నారు.

### టికెట్ పై పెరుగుతున్న ఆశలు....

కందుకూరు నియోజకవర్గ రాజకీయాలలో దివి కుటుంబానికి ప్రత్యేక స్థానం కలిగి ఉంది. మానుగుంట , దివి కుటుంబాల మధ్య ఎన్నికల పోరుంటే నువా..నేనా అన్నట్లు ఉంటుంది. అయితే దివి శివరాం 2019 ఎన్నికల తరువాత తాను పోటీకి దూరంగా ఉంటానని ప్రకటించటంతో ఆయన అభిమానులు నిరుత్సాహంనకు గురైయ్యారు. పార్టీ గెలిచే సమయంలో పోటీకీ దూరంగా ఉంటానని ఎందుకు ప్రకటించావని మాజీ ఎమ్మెల్యేలు , బంధువులు విమర్శిస్తున్నారని తన సన్నిహితులతో ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆయన పోటీకి సిద్ధంగా ఉంటే బలపర్చేందుకు ఓ బలమైన నాయకుడు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు కూడా టీడీపీ తరుపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు టికెట్ ఇస్తే ఖచ్చితంగా గెలుస్తారని ఇటీవల ప్రజల చేత ఎన్నుబడిన నాయకుడు స్వయంగా చంద్రబాబు నాయుడుకు చెప్పినట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాలు చురుకుగా ప్రజలల్లోకి తీసుకుని వెళ్తుతున్న ఇంటూరి నాగేశ్వరరావుకే పార్టీ టికెట్ లభిస్తుందని ఆయన వర్గం ఆశాభావం వ్యక్తం చేస్తుంది. వైసీపీ అధ్యక్షులు జగన్‌మోహన్ రెడ్డి సిట్టింగ్ లకే టికెట్ ఉంటుందని ప్రకటించినట్లుగానే , చంద్రబాబు నాయుడు కూడా అభ్యర్థులను ఖరారు చేయాలని టీడీపీ శ్రేణులు కోరుతున్నారు. ఆ నేతలకు చెందిన మద్దతుదారులు తమ నేతకే టికెట్ దక్కుతుందని ఆశలు పెచ్చుకుంటున్నారు.తెలుగుదేశం పార్టీ టికెట్ ఎవరికి వరిస్తుందో వెచ్చి చూడాల్సిందే.

## జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసిన వైసిపి

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** రాష్ట్ర రాజకీయాలలో నెల్లూరు జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం సంతరించుకున్నది. రాజకీయంగా ఇటు వైసిపి కి కంచుకోటగా ఉన్న నెల్లూరు జిల్లాలో ఇటీవల ఇద్దరు శాసనసభ్యులు బహిరంగంగానే బయటకు రాగా నిన్న జరిగినటువంటి ఎమ్మెల్సీల ఎన్నికలలో మరో శాసనసభ్యుడు బహిరంగంగా తెలుగు దేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేయడంతో శాసనమండలిలో తెలుగుదే శానికి మరొక స్థానం కైవసం చేసుకుంది. ఇందుకు కారణమైన ఈ ముగ్గురిని వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే జిల్లాలోని కోటమిరెడ్డి వర్గం తెలుగు తీర్థం పుచ్చుకొని సైకిల్ ఎక్కడ జరిగింది. అయితే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాత్రం నిన్నటి వరకు కూడా పార్టీ యొక్క ఆదేశానుసారముగానే పని చేస్తున్నానని ప్రకటించారు. సమీక్ష సమావేశాలలో పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2024 లో సంవత్సరంలో జరుగనున్న ఎన్నికలలో శేఖర్ రెడ్డి కి అవకాశం లేదు అని పరోక్షంగా తెలియచేయడంతో కొంతకాలంగా నిరాశతో ఉన్న శేఖర్ రెడ్డి తన రెండోభార్య ను ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి దించడం తద్వారా మేకపాటివారి కుటుంబంలో కూడా అంతర్గతంగా విభేదాలు ఏర్పడిన సంగతి జగమెరిగినది. ఇది ఏమైనా ఈ ఎన్నికల ఫలితాలను బట్టి చూస్తే పాత నెల్లూరుజిల్లాలో వైసీపీకి గతంలో పది స్థానాలు ఉండేవి నేడు ఏడు స్థానాలకు చేరుకోవడం జరిగింది. భవిష్యత్తులో జిల్లాలో పలు రాజకీయ మార్పులు జరిగేందుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది .

## వందేభారత్ రైళ్ల తయారీ బిడ్‌ను విదేశీ కంపెనీ గెలుచుకున్న విషయం వాస్తవమేనా : వేమిరెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు::** పార్లమెంట్ లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , 200 వందేభారత్ రైళ్లను తయారు చేసేందుకు సంబంధించిన బిడ్ ను రష్యా కంపెనీ గెలుచుకున్న విషయం వాస్తవమేనా. అలా అయితే వాటి వివరాలు రష్యాతో వాణిజ్య సంబంధాలను తగ్గించుకోవాలని భారత్‌పై భారీ ఒత్తిడి ఉన్నందున, భౌగోళిక, రాజకీయాల దృష్ట్యా, రష్యా మరియు ఉక్రెయిన్ మధ్య పరిణామాల ఈ బిడ్ విషయమై ప్రభుత్వం చూస్తున్న తీరు తదితర వివరాలను తెలుపమని ప్రశ్నించారు. అందుకుగాను స్పందించిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మెట్రోమాగన్మాష్, మైటీస్చ్, రష్యా, రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్, న్యూ ఢిల్లీతో ఏకీకృతమై జాయింట్ స్టాక్ కంపెనీ లోకో మోటివ్ ఎలక్ట్రానిక్ సిస్టమ్స్రష్యా, భారతీయ ప్రమాణాల ప్రకారం 200 వందే భారత్ రైళ్ల తయారీకి సంబంధించిన టెండర్‌లో పాల్గొనడం జరిగింది.ఈ టెండర్ మూల్యాంకనం నిర్ధారణ దశలో ఉంది అని తెలిపారు.

## సామాజిక తనిఖీలు పారదర్శకంగా నిర్వహించండి

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం** :మండలంలోని 21గ్రామపంచాయతీ లలో ఉపాధి హామీపథకం లో 2021 22 ఆర్థిక సంవత్సర లో జరిగిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలు పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో రఫిక్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెలుగు కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సామాజిక తనిఖీల అంశంపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ నేటి నుండి సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తారని అనంతరం గ్రామ సభ ద్వారా వివరాలు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సంజీవరావు ఏపీవో సమీర్ బాషా, ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభలో మత్స్య సంపద గురించి ప్రశ్నించిన ఎంపి

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** పార్లమెంట్ లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , దేశంలోని మత్స్య సంపద గురించి, ఫిషింగ్ సర్వే ఆఫ్ ఇండియా ప్రచురించిన వార్షిక ఫిషింగ్ రిసోర్సెస్ సర్వే యొక్క ముఖ్యాంశాలు గత ఐదు సంవత్సరాలు ప్రస్తుత సంవత్సరంలో, సంవత్సరవారీగా, ఆంధ్రప్రదేష్ తీరానికి సంబంధించిన ప్రత్యేక సూచనతో వాటి వివరాలు బీగత రెండు సంవత్సరాల కాలంలో మత్స్యకారులు/మత్స్యకారుల సంస్థలతో నిర్వహించిన ఇంటరాక్షన్ వర్క్‌షాప్‌లు, మారిటైమ్ ఎగ్జిబిషన్‌లు మొదలైన వాటి వివరాలు, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి నవి ఏ పద్ధతిలో సంభావ్య ఫిషింగ్ జోన్ మ్యాప్‌లను సృష్టిస్తుంది, మత్స్యకారులు లక్ష్యానికి చేరుకొనేందుకు ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలుపమని ప్రశ్నించారు.అందుకుగాను స్పందించిన కేంద్రమంత్రి పర్షోత్తం రూపాలా , ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా పరిశోధనాత్మక మత్స్య వనరుల సర్వేను ఇండియా ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లోపంపిణీ, చేపల నిల్వలు అంచనా వేయడం చేస్తోంది. వివిధ ప్రచురణల ద్వారా దాని ఫలితాలను ప్రచురిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఉన్న జోనల్ బేస్, మత్స్యకారుల ప్రయోజనాల కోసం 4 ప్రాంతీయ వర్క్‌షాప్‌లు, 05 బహిరంగ సభలు, 04 ప్రదర్శనలు 10 శిక్షణ/అవగాహన కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించడం జరిగినది. ఇందులో గత రెండేళ్లలో మొత్తం 10,461 మంది మత్స్యకారులు/ వాటాదారులు పాల్గొన్నారు. పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ మ్యాప్‌లు ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ హైదరాబాద్ ద్వారా రూపొందించబడ్డాయి, మత్స్యకారులు లక్ష్య ప్రాంతాన్ని చేరుకోవడంలో ఇవి సహాయపడుతాయి. సముద్ర మత్స్య వనరుల జియో-ట్యాగింగ్‌తో సహా దాని సర్వే ఫలితాల నుండి డేటా బేస్‌ను సృష్టిస్తుంది మరియు ఉత్పత్తి ప్రక్రియ యొక్క మెరుగుదల కోసం భాగస్వామ్యం చేయబడింది యొక్క అవసరమైన పునఃధృవీకరణ కూడా నిర్వహించబడుతుంది. అంతేకాకుండా, భారతదేశం లోని తీరప్రాంతాల్లోని సర్వే ఫలితాల ఆధారంగా జియోట్యాగ్‌తో రిచ్ ఫిషింగ్ గ్రౌండ్‌ల కోసం మ్యాప్‌లను రూపొందిస్తుంది ఇది సాధారణ ప్రాతిపదికన ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా ద్వారా మత్స్యకారులకు, వాటాదారులకు సంవత్సరాంతం పంపిణీ చేయబడుతుంది అని తెలిపారు.

## టీడీపీ నేతల సంబరాలు

**విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:** రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపును పురస్కరించుకుని నెల్లూరు రూరల్ పరిధిలోని వేదాయపాలెం కూడలి వద్ద మాజీ కార్పొరేటర్ దొడ్డపనేని రాజా నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చి, పరస్పరం మిఠాయిలు తినిపించుకుని ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో పెంచల్ నాయుడు, సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, శివాచారి, ఇలియాస్ పాల్గొన్నారు.

### చంద్రబాబు నాయుడును కలిసిన నాగేశ్వరరావు

**విశాలాంధ్ర-కందుకూరు:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వివరాలను నాగేశ్వరరావు, చంద్రబాబు నాయుడుకి వివరించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాగా కష్టపడి పనిచేశారని చంద్రబాబు నాయుడు అభినందిస్తూ, రాబోయే ఎన్నికల కోసం ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని నాగేశ్వరరావుకి సూచించారు.

### ఆశలు రేపిన పట్టభద్రుల ఫలితం

**విశాలాంధ్ర-కందుకూరు:** కందుకూరు నియోజకవర్గంలో 2004నుంచి తెలుగుదేశం పార్టీ ఓటమిని చవిస్తూనే ఉంది. నిస్సహాయ నిస్పృహలో నిమగ్నమైన తెలుగుదేశం పార్టీకి ఇటీవల జరిగిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు ఊరటనిచ్చాయి. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలల్లో కూడా గెలుపు పై ఆశలు రేకెత్తిస్తున్నాయి. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆధికారం చేపట్టడం ఖాయమని తెలుగు తమ్ముళ్ళు కుండలు బద్దలు కొడుతున్నారు. దీంతో కందుకూరు నియోజకవర్గంలో టీడీపీ తరుపున పోటీ చేయటానికి మాజీ ఎమ్మెల్యేలు పోతుల రామారావు, దివి శివరాం, టీడీపీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ లకు ఆశలు పెరిగాయి. ఆ నాయకుల మద్దతుదారులు తమ నేతకే టీడీపీ తరుపున టికేట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### డాక్టర్ విజయ్ కుమార్ హత్యకేసులో తీర్పు

**విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో::** నెల్లూరు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ విజయ్ కుమార్ హత్యకేసులో సంచలన తీర్పు వెలువరించగా ఇందులో ఐదుగురికి జీవిత ఖైదుతోపాటు 5వేల జరిమానాను ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి సత్యవాణి విధించారు. 2015మే28జరిగిన హత్యలో భార్య, కుమారుడుతో పాటు మరో ముగ్గురికి శిక్ష ఖరారు కాగా భార్య, భర్తల మధ్య వివాదంతో పాటు ఆస్తి తగాదాలే హత్యకు కారణమని నిర్ధారించిన న్యాయస్థానం విజయకుమార్ భార్య వెలగపూడి ఉషారాణి, కుమారుడు గుడిగుంట సుందరయ్య, కున్నిశెట్టి శ్రీధర్,మీసాల గంగరాజు ,పామాంజి పోలురాజులు కుట్రదారులుగా కోర్టు ప్రకటించింది.

## టిడిపి నేతల సంబరాలు

**విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:** రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచమర్తి అనురాధ గెలుపును పురస్కరించుకుని సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సూచనలతో నెల్లూరు సిటీ పరిధిలోని పప్పులవీధి కూడలి లో 8,9 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జీ కువ్వారపు బాలాజి తెలుగు దేశం పార్టీ స్థానిక ఆర్యవైశ్య నాయకులు బ్రహ్మం గుప్తా,కొండా ప్రవీణ్, శేషయ్య, దర్శి హరికృష్ణ, బవనాసి సురేష్ గార్లతో కలసి పప్పుల వీధి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చి మిఠాయిలు తినిపించుకుని సంబరాలు చేసుకొని 2024లో మా అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కువ్వారపు బాలాజీ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలతో తెలుగుదేశం ప్రభంజనం మొదలైందని రాబోవు రోజులలో ఈ ప్రభంజనంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కొట్టుకొని పోవడం. చంద్రబాబు. నాయుడు తిరిగి అఖండ విజయం తో ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలియజేశారు.పై కార్యక్రమంలో మమిదాల మధు, జిల్లామైనారిటీ అధ్యక్షులు మొయినుద్దీన్, రామగిరి సుబ్రమణ్యం, బ్రహ్మానాయుడు, కువ్వారపు నాగేశ్వరరావు, గంగపట్నం శివకుమార్ బాపిసెట్టి కిరణ్ 6,7,8,డివిజన్ల అధ్యక్షులు అన్నపూర్ణ, దాసరి వేణుగోపాల్,బీసీ బాబు. ముజ్జు,శేఖర్,కేసి నాయుడు,కిరణ్ చౌదరి, నారా శ్రీనివాసులు, నాయుడు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ

**విశాలాంధ్ర-మనుబోలు:** మనుబోను మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం సరస్వతి దేవి పూజా విద్యార్థులు ఉపాధ్యాయులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శాస్త్రోక్తంగా ఉదయం పూజా కార్యక్రమంతో ప్రారంభమై మధ్యాహ్నం పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కే. దేవిడ్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం అంతా ఉపాధ్యాయులంతా కష్టపడి పాఠాలు బోధించారని పిల్లలంతా ఇష్టపడి చదివి 10వ తరగతిలో మంచి ఫలితాలను సాధించి పాఠశాలను మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆప్షన్ మెంబర్ అనమాల ప్రభాకర్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సునీత, మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### గ్రంథాలయం సర్వే ప్రారంభం

**విశాలాంధ్ర-లింగసముద్రం:** మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక వివాదాలకు కారణమైన పాత గ్రంథాలయం భూమి ఎవరిది అనే అంశంపై హైకోర్టు ఉత్తర్వులు మేరకు తాసిల్దార్ ఎం.వి.ఎస్ సుధాకర్ రావు ఎంపీడీవో చంద్రసేన్ డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్ ప్రభాకర్ ఇన్చార్జి మండల సర్వేయర్ ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే ప్రారంభం అయింది ఈ సందర్భంగా సర్వే నంబర్ 134 లోని రెండు సెంట్లు భూమి సర్వే ప్రారంభమైంది. ఈ సందర్భంగా గతంలో ప్రసూతి గదికి తన తండ్రి కోవూరి పాపయ్య దానం ఇచ్చారని ఆయన కుమారుడు శ్రీనివాసులు అన్నారు. 30 సంవత్సరాల పాటు ఆ ప్రాంతంలో గ్రంధాలయం కొనసాగిందని ప్రస్తుతం ఇతరుల ఆక్రమించేది శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారని ఎంపీడీవోకి వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులకు ఇతరులకు వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అక్కడ గ్రంథాలయం ఉందని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు శనివారం సర్వే మరల కొనసాగుతుందని ఎంపీడీవో తెలిపారు

## పోస్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం :సిడిపిఓ

**విశాలాంధ్ర-మనుబోలు:** పోష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జిల్లా శిశు సంక్షేమ శాఖ పిడి సూచనలు మేరకు మనుబోలు మండలంలోని అక్కంపేట గ్రామ (బిసి) కాలనీలో పోషణ పక్వాడ్ కార్యక్రమం వెంకటాచలం ప్రాజెక్ట్ సిడిపిఓ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మార్చి 20 తేది నుంచి ఏప్రిల్ మూడో తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.పోషణ ట్రాకర్‌లో బరువులు ఎత్తులను నమోదు చేయడం జరిగిందన్నారు. చిన్నారులు తీసుకునే ఆహారంలో పోస్టికాహారం ప్రాధాన్యతను గుర్తించి, ప్రజలను అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు చొరవ తీసుకొని స్థానికంగా లభించే ఏ ఆహారంలో ఎలాంటి పోషణ విలువలు ఉన్నాయో వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ ఆదినారాయణమ్మ, మహిళా పోలీస్ ఆయుషా, సెక్రెటరీ సుమంతి, అంగనవాడి కార్యకర్తలు, వెంకటరమణమ్మ, వెంకటసుబ్బమ్మ, మస్తానమ్మ ,వసుంధర, ఆయాలు వెంకటమ్మ, తల్లులు ,పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజ నిర్మాణమే మన లక్ష్యం

**విశాలాంధ్ర-కందుకూరు:** క్షయ రహిత సమాజ నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యధికారి డా.జువేరియా బాను అన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధికి స్వస్తి పలకాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్‌టియస్ శ్రీమన్నారాయణ ,ఎఎన్‌యం మంజుల , యంఎల్‌హెచ్‌పి రమ్య , ఆశావర్కర్స్ వసంత , మాధవి , అనిత , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల నిల్వల పరిశీలన

**ముత్తుకూరు-విశాలాంధ్ర:** వ్యవసాయ సీజన్ పూర్తి కావడంతో మార్క్ఫెడ్ నుండి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులను సరఫరా చేయడం ప్రభుత్వం చేస్తుంది. అయితే ఏడాది రబీ సీజన్ పూర్తి కావడంతో రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు నిల్వలు ఏ కేంద్రంలో ఎంత మేర ఉన్నాయో, ఎంత మేర రైతులు ఉపయోగించుకున్నారు వంటి లెక్కలను చూసి పూర్తిస్థాయి నివేదికను జిల్లా వ్యవసాయ అధికారి పంపడం జరుగుతుందని అబ్ మేనేజర్ విద్యాధరి తెలిపారు. అలాగే రైతు భరోసా కేంద్రాలను ఈ ఎరువుల నిల్వలను ఉంచడం జరుగుతుందని వేసవిలో రైతులు వేసే పంటలకు కూడా ఈ ఎరువులు ఉపయోగించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు, ముత్తుకూరు మండలాల్లోని రైతు భరోసా కేంద్రాలను శుక్రవారం పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోష్నారాణి, సచివాలయ వ్యవసాయ సహాయకులు చందన, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## 10తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణి

**విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:** కక్షాయణి ఇన్ఫ్రా అండ్ డెవలపర్స్ ఆర్ కే గౌడ్ ఎన్విరో ఇంజనీర్స్ఆధ్వర్యం లో కోవూరు నియోజక వర్గ పరిధి లోని 30 పైగా గవర్నమెంట్ హై స్కూల్స్ నందు 10 తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తునట్లు కక్షాయణి ఇన్ఫ్రా అండ్ డెవలపర్స్ సి ఎం జి మరియు ఆర్ కే గౌడ్ ఎన్విరో ఇంజనీర్స్ ఎం డి ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ తాము ఎంతో కాలంగా నెల్లూరు జిల్లా లో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని , కావూరు నియోజక వర్గం లో విద్యార్థులకు తమ వంతుగా అన్ని రకాల సహాయ సహకారం అందిస్తామని అందులో భాగంగా 10 తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పరీక్ష అట్టలు, జామెట్రీ బాక్స్‌లు, పెన్‌లు, పెన్సిల్‌లు, పౌచ్‌లు, వాటర్ బాటిల్స్ తదితరాలను అందించామన్నారు. అలాగే విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉతీర్ణులు అవ్వాలని అన్నారు. రాబోవు రోజుల్లో ఉత్తమ విద్యార్థులకు అభినందనలు ,సత్కారాలు చేస్తామని అలాగే పై చదువులకు అవసరమైన కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా కొడవలూరు, పార్లపల్లి, వావిళ్ళ రామతీర్థం హైస్కూల్‌ల హెడ్ మాస్టర్‌లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్‌లో రాపూరు గ్రామదేవత జాతర

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరు గ్రామదేవత రాపూరమ్మ గుడి పునర్ నిర్మాణం జరిగి కుంభాభిషేకం తదనంతరం మండలం 41 రోజులు జరుగుతున్న పూ జలు,ఉభయాలు అమ్మవారికి నిత్యం నైవేద్యాలు పండితులు హరిస్వామి వేద మంత్రాలతో అత్యంత వైభవంగా జరుగుతు న్నాయి తదనంరం రాపూరమ్మ కు ఏప్రిల్ 7,8,9 తెదులలో (జాతర) కోలుపుమూడురోజులు శుక్రవారం, శనివారం,ఆదివారం వరకు అత్యంత వైభవంగాజరుగునని కోలుపు మొదటి రోజైన శుక్రవారం ఉదయం 7 గంటల కు రాపూరమ్మ కు అభిషేకం,9 గంటలకు పుట్టమట్టి మంగళ వాయిద్యాలతో తెచ్చుట, సాయంత్రం 4 గం అమ్మవారి అ హ్వానం,రాత్రి 9 గం పాట కచ్చేరి కార్యక్రమాలు,రెండవ రోజైన శనివారం ఉదయం 11 గం అమ్మవారికి పూలంగి సేవ మధ్యాహ్నం 12 గం అన్నదానం, సాయంత్రం గంగపెట్టిఊరె గింపు కార్యక్రమాలు,చివరి రోజై న అదివారం ఉదయం రాపూర మ్మ ఆలయ ప్రాంగణంలో గ్రామ పొంగళ్ళు,సాయంత్రం 6.30 ని లకు గ్రామోత్సవం అంగరంగ వై భవంగా మేరుమేట్లు గోలిపే విద్యుత్ అలంకరణలతో,బాణా సంచారల మధ్య మేళతాళలతో అత్యంత వైభవంగా పండితుల వేదమంత్రాలు నడుమ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.

## పంచుమర్తి అనురాధకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-కందుకూరు:**ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో అఖండ విజయం సాధించిన విజయవాడ నగర మాజీ మేయర్ పంచుమర్తి అనురాధకు కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ (చట్టబద్ధంగా , రాజ్యాంగబద్ధంగా) అసెంబ్లీ నామినల్ రూల్స్ ప్రకారం తెలుగుదేశం పార్టీకి 23 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయనే విషయం తెలుసుకోకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సకలశాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి, కొంతమంది నాయకులు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పంచుమర్తి అనురాధను ఏవిధంగా పోటీకి నిలబెట్టారో సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను , టీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు , ముస్లిం మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ , ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య , వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర , కందుకూరు పట్టణం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలుమండలంలోని16 గ్రామ పంచాయతీలలో గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి గ్రామసభల అనంతరం ఈనెల29వ తేదీప్రజా వేదిక నిర్వహిస్తామని స్టేట్ రిసోర్స్ పర్సన్ తిరుపతయ్య తెలిపారు. అయితే శుక్రవారం అల్లిమడుగు, బిట్రగుంట ,ఏనుగుల బావి, జువ్వలదిన్నె గ్రామాలలో గ్రామసభలు నిర్వహించవలసి ఉండగా బిట్రగుంట సచివాలయంలో ఆటీసే లేకపోవడం గమనార్హం.

## తెల్లబంగారం అక్రమ తరలింపు పట్టుకున్న గ్రామస్తులు: కేసు నమోదు

**విశాలాంధ్ర-అనుమసముద్రం పేట:** అనుమసముద్రంపేట ప్రభుత్వ భూముల్లో ఉన్న తెల్ల రాయి అక్రమంగా తవ్వి గుట్టుచప్పుడు కాకుండా తరలించు కుపోతున్నరు.కోట్లలో ప్రభుత్వానికి గండి కొడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏఎస్ పేట మండలం చౌట భీమవరం గ్రామంలో ప్రభుత్వ భూముల్లో యదేచ్చగా అక్రమంగా కొందరు అక్రమార్కులు తెల్ల బంగారం గా భావించే తెల్లరాయి సంపదను దోచుకుంటున్నారని వారికి స్థానికులు కొందరు అండగా ఉన్నట్లు సమాచారం .కోట్ల రూపాయలు విలువచేసే తెల్ల రాయి పొలిమేర్లు దాటి పోతున్నా అధికారులు మాత్రం పట్టి పట్లనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులకు దీనిలో హస్తముందని పలువులు చర్చించుకుంటున్నా విషయం తెలుసుకున్న పోలీసులు రెవెన్యూ సిబ్బంది స్పందించారు. తాజాగా బుధవారం రాత్రి తెల్ల రాయిని ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు జెసిబి లతో పెద్దపెద్ద కొక్కిలేనులతో తొవ్వి టిప్పర్లకు లోడ్ చేసి దాటేస్తున్నారన్న విషయం తెలుసుకున్న స్థానికులు అధికారులకు.సమాచారం ఇవ్వడంతో అధికారులు అర్ధరాత్రి స్పందించారు. వీఆర్ఏలను సంఘటన స్థలానికి పంపి తవ్వకాలను నిలుపుదల చేశారు. వీఆర్ఏ చేత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించారు. కంకర తరలించేందుకు సిద్ధంగా ఉన్న టిప్పర్నుఅధికారులు ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న ఏఎస్పేట పోలీసులు హుటా హుటీనా సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. తవ్వకాలు జరుపుకుండా నిరోధిం చారు. మిషన్ సైతం పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని తెలిపారు. ఈ విషయమై తాసిల్దార్ శుభ్రమ్మ విలేకరులతో మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తెల్లరాయి తవ్వకాలు జరపడం చట్ట వ్యతిరేకమన్నారు. వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ దారులపై పోలీసులకు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

## చిరుధాన్యాలతో మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం: ఐసీడీఎస్ సూపర్వైజం

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం:** సంపూర్ణ ఆరోగ్యానికి మహిళల్లో ఎముక పుష్టి, రక్తవృద్ధికి చిరుధాన్యాలు ఎంతో కీలకమని చిరుధాన్యాలు తినడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ కొత్తూరి సునీత తెలిపారు.శుక్రవారం మండల లంలోని కాకుటూరు పంచాయతీ లోని చెర్లోపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు, కిషోర్ బాలికలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య ఉండదని అన్నారు. అలాగే చిరుధాన్యాలు పోషక విలువలు అధికంగా ఉంటాయని వాటిని తీసుకున్న వారంతా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని ఆమె తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరికి అందుబాటులో చిరుధాన్యాలు ఉంటాయని, అలాగే ఆకుకూరలు కాయకూరలు తీసుకోవడం వల్ల కూడా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కొత్తూరి సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాజేంద్ర కుమార్,మహిళా సంరక్షణా కార్యదర్శి సుమలత, అంగన్వాడి సిబ్బంది రమాదేవి, కోటేశ్వరమ్మ, తల్లులు తదితరులు పాల్గొన్నారు

## క్యాంపస్ ప్లేస్ మెంట్స్‌లో 80 మంది ఎంపిక

**విశాలాంధ్ర-కావలి:** కావలి పట్టణం లోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీ లో ఈవోఎస్ గ్లోబ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహించారు. బ్యాంకింగ్ సెక్టార్ కు సంబంధించి నిర్వహించిన ఈ ప్లేస్ మెంట్స్ లో పలు కళాశాలల నుండి 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెండు రౌండ్ల పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎమ్మెస్సార్ కళాశాల కు చెందిన 80 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు కంపెనీ ప్రతినిధులు నియామక పత్రాలను అందించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ అభినందించారు. విద్యతో పాటు ఉపాధి అవకాశాలు విద్యార్థులకు కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ గొట్టిపాటి కొండప నాయుడు, సుకుమార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల లో ఘనంగా సరస్వతీ పూజ

**విశాలాంధ్ర-కొండాపురం:** మండలం తూర్పు యర్రబల్లి లోని ఉన్నత పాఠశాలలో సరస్వతీ పూజ మరియు పాఠశాల వార్షికోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. సరస్వతి పూజ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రమోద్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ సరస్వతి దేవి అనుగ్రహంతో పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,పి.ఈ.టి సురేష్ ,గ్రామస్తులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీద

**విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లినివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంపై శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు.త్వరలో శాసనమండలిలో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న ఎమ్మెల్సీలను చంద్రబాబు నాయుడు అభినందించారు.

## దేవాలయ నిర్మాణమునకు విరాళం

**విశాలాంధ్ర-కందుకూరు:** పట్టణంలోని అంకమ్మ తల్లి దేవాలయ పున:నిర్మాణ పనులకు దాతలు భక్తులు సహకరించాలని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి పిలుపుమేరకు స్పందిస్తూ శుక్రవారం గోకరాజు శ్రీనివాసులు ధర్మపత్ని భూలక్ష్మి కుమారుడు వెంకట సాయి కిరణ్ కుమార్తె మేఘన కుమారి రూ 5,116లను నిర్మాణ కమిటీ సభ్యులు ఆవుల మాధవరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి, వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

## దళిత, క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలి

**విశాలాంధ్ర-నెల్లూరు సిటీ:**:దళిత, క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని నెల్లూరు బాప్టిస్ట్ మినిస్ట్రీస్ జిల్లా అధ్యక్షులుదాక్టర్ దాసరి రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళిత, క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిఫార్సు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన అసెంబ్లీలో చర్చించి, కేంద్రానికి సిఫార్సు చేశారని తెలిపారు. తాము ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## ఘనంగా అనిత జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-కందుకూరు:** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత జన్మదిన కార్యక్రమం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, పట్టణ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, రాష్ట్ర నాయకులు చిలకపాటి మధు బాబు, చదలవాడ కొండయ్య, పార్లమెంటు నాయకులు గోచిపాతల మోషే, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పార్టీ నాయకులు వడ్డెళ్ళ రవిచంద్ర, సలాం, చుండూరి శీను, ఫిరోజ్, బద్దిపూడి శిఖామణి, లింగాబత్తిన మాల్యాద్రి, అక్కిలగుంట ప్రకాశం, మహిళా నాయకులు అత్తంటి శ్రీలక్ష్మి, ముప్పవరపు హారిక, మయూరి, పిడికిటి లక్ష్మి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ తనిఖీలు పారదర్శకంగా నిర్వహించాలి ఎంపీడీవో

**విశాలాంధ్ర-లింగసముద్రం:**మండల పరిధిలో ఉపాధి హామీ 2021 22 ఆర్థిక సంవత్సర లో జరిగిన ఉపాధి పనుల సామాజిక తనిఖీలు పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో చంద్రసేన్ సూచించారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీల అంశంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా 11 మంది బృందం ఈనెల 25 నుండి సామాజిక తనిఖీలు గ్రామాల్లో నిర్వహిస్తారని అనంతరం గ్రామ సభ ద్వారా వివరాలు అందజేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీడి సంజీవరావు ఏపీవో అబ్దుల్లా క్వాలిటీ కంట్రోల్ ఈ వేణుగోపాల్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అధిష్టాన నిర్ణయం శిరోధార్యం

**విశాలాంధ్ర-ఉదయగిరి:** శాసనసభ్యులు కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఆయన్ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ నుంచి శుక్రవారం పార్టీ సస్పెండ్ చేసింది ఈ సందర్భంగా స్థానిక మాజీ సొసైటీ చైర్మన్ మూలే వినయ్ రెడ్డి మండల నాయకులతో కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయడం బాధాకరం అన్నారు పార్టీ ఆయన్ను సస్పెండ్ చేసింది దానిని మేము స్వాగతిస్తున్నాము అధిష్టానం తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉంటాము రానున్న రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నందున నియోజకవర్గాన్ని ఒక సమర్థవంతమైన నాయకుడిని పార్టీ నిర్ణయించి పంపాలన్నారు ఆయన నాయకత్వంలో పనిచేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి తిరుపతి సుభాన్ కోఆప్షన్ నెంబర్ షేక్ సుభాని మాజీ కో ఆప్షన్ నెంబర్ షంషేర్ మాజీ సర్పంచ్ మూల సుబ్బారెడ్డి ఓబుల్ రెడ్డి అప్పుడు నాయకులు కృష్ణారెడ్డి బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ సేవా సంస్థకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం



**విశాలాంధ్ర - కావలి :** కమ్మ సేవా సంస్థకు తనవంతు సహాయ, సహకారం ఎప్పుడు మెండుగా ఉంటుందని ప్రముఖ వ్యాపారవేత, బిల్డర్ కన్నం వెంకటకృష్ణ చౌదరి చెప్పారు. శుక్రవారం పట్టణంలోని వెంగళరావు నగర్ లో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముసునూరు కి చెందిన బిల్డర్ కన్నం వెంకటకృష్ణ చౌదరి రూ. 1లక్ష చెక్కును విరాళంగా కమ్మ సేవా సమితి అధ్యక్షుడు మాకినేని మాల్యాద్రి నాయుడు కు అందజేశారు. ఈ సందర్భంగా కమ్మ నాయకులు వెంకటకృష్ణ చౌదరికి ధన్యవాదాలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకట కృష్ణ చౌదరి మాట్లాడుతూ తాను కమ్మ సేవా సంస్థకు లక్ష రూపాయలు విరాళంతో పాటు కార్యాలయానికి కావాల్సిన ఫర్నిచర్ ను కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాన్నారు. అంతే కాకుండా మున్ముందు కూడా కమ్మ సోదరులకు ఎలాంటి కష్టం వచ్చినా తనవంతుగా సహాయ సహకారాలను అందజేస్తానన్నారు. అలాగే కమ్మ సేవా సంస్థకు తన సహాయ సహకారాలు మెండుగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో కమ్మ నాయకులు కన్నం శ్రీధర్ నాయుడు, పట్టిగుంట మధుబాబు చౌదరి, రాయుడు, మహేష్ నాయుడు, మమిళ్లపల్లి వెంకట రమణయ్య, పల్లి ప్రభాకర్, పలువురు కమ్మ నాయకులు పాల్గొన్నారు.

## బివి రమణకు ఘన సన్మానం

**విశాలాంధ్ర- కందుకూరు:** వలేటివారి పాలెం మండలంలోని శాఖవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యానివర్సరీ ఫంక్షన్ సందర్భంగా ఎస్ఏ హిందీ ఉపాధ్యాయుడు బి.వి రమణకు పాఠశాల స్కూల్ స్టాఫ్ హెచ్ఎం ఘనంగా సన్మానించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ఏవిధంగా రాయాలి, ఆరోగ్యంగా ఎలా ఉండాలి, తల్లిని తండ్రిని గురువుని ఎలా గౌరవించాలి మానసిక ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలనే అంశాలను విద్యార్థులకు వివరించి విద్యార్థులలో మానసిక ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచలకోన ఆలయ హుండీ లెక్కింపు:ఏసి

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో వెలసియున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసిం హ స్వామి దేవస్థానంలో ఈనెల 27వ తేది సోమవారం నుండి లెక్కింపు కార్యక్రమము జరుగు తుందని ఆలయఅసిస్టేం ట్ కమీషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి జనార్ధన రెడ్డితెలియజెసారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సోమవారం ఉదయం గం:8.00ల కు హుండీలు లెక్కిపు కార్యక్రమం జరుగుతుందని. ఈ కార్యక్రమంలోదేవాదాయశాఖ నెల్లూరు అధికా రి,ఆలయ ధర్మకర్తల మండలిచైర్మన్ చెన్ను. తిరు పాల్ రెడ్డి, ధర్మక ర్తల మండలి సభ్యులు, మండల రెవెన్యూ అధికారులు, పోలీ స్ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది మరియు దేవస్థానం రిలీజియస్, సెక్యుల ర్ సిబ్బంది, దేవస్థా నం మోతకాపులు, రిటైర్డ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారు. ఆసక్తి గల భక్తులు ఈ హుండి లెక్కింపు కార్యక్రమంలో ఎలాంటి బంగారు, వెండి అభరణములు లేకుండా పంచ,ధోవతి ధరించి పాల్గొనవచ్చునని ఆలయ అసిస్టేంట్ కమీషనర్ మరియు కార్యనిర్వా హణా అదికారి కె.జనార్ధన్ రెడ్డి తెలియజేసారు.

## దెబ్బతిన్న పంటలను కొనుగోలు చేసి రైతులను అదుకోవాలి

**విశాలాంధ్ర-కందుకూరు:** అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను అదుకోవాలని పిడికిటి శంకర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం కురిసిన అకాల వర్షంనకు శనగ ,కొత్తిమీర పంటలు బాగా దెబ్బ తిన్నాయని, రంగు మారిన ధాన్యంను మార్కెట్ యార్డు ద్వారా కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దెబ్బత్ని పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

## నేటి నుంచి ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు

**విశాలాంధ్ర-నెల్లూరు సిటీ:** స్థానిక మైపాడు రోడ్ లోని ప్రశాంతి నగర్ లో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు నేటి నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తాత వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానం నిర్మాణ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నేటి నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నేడు సుప్రభాత, తోమాల,కోయిల్ ఆల్వార్, తిరుమంజరం తదితర సేవలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 27వ తేదీన శ్రీనివాస కళ్యాణ మహెూత్సవం, నగరోత్సవం కార్యక్రమాలు వైభవోపేతంగ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**విశాలాంధ్ర- అనుమసముద్రం పేట:** ఏఎస్ పేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతి దేవి పూజ విద్యార్థులు ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తితో పూజలు చేశారు. త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని హెచ్ఎం అబ్దుల్ హమీద్, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ప్రసన్న, ఉప చైర్మన్ హరి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులను దీవించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, అట్టలు దాతలు అందజేశారు.

## పాత బిట్రగుంటలో కౌలురైతు ఆత్మహత్య

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలు మండలం పాత బిట్రగుంట అరుంధతి వాడలో శుక్రవారం పరుసు రమణయ్య( 48) అనే కౌలురైతు ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామంలోని రైతులవద్ద పదిఎకరాల సాగుభూమినీ కౌలుకు తీసుకొని లక్షల రూపాయలు అప్పుతెచ్చి వ్యవసాయంచేసి తీరా పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో నేలపాలు కావడంతో తట్టుకోలేక గుళికలు తిని ఆత్మహత్య చేసుకున్నాడ. ఎరమణయ్యకు వయసుకు వచ్చిన ముగ్గురు ఆడపిల్లలు, ఒకఅబ్బాయి, భార్య ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్తులను కంట తడి పెట్టిస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ఆకుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎమ్మెల్సీగా అనురాధ విజయంతో సంబరాలు

**విశాలాంధ్ర- లింగసముద్రం:** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పంచమర్తి అనురాధ అపూర్వ విజయం సాధించిన సందర్భంగా లింగసముద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపారంగయ్య ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూరిమెట్ల మాల్యాద్రి ,మండల పార్టీట్రెజరర్ అడపా నరసయ్య, దేవకి సుబ్రహ్మణ్యం, పంగా పోల్ రెడ్డి, ఉమ్మడిశెట్టి రాధాకృష్ణయ్య, ఎంరామకేశవులు, కిలారి తిరుపతయ్య ,అర్థాకుల చిన్న సత్యం ,కుమారి రమణయ్య ,చిరు తోటి బాలకోటయ్య ,చింత దేవదాసు ,పూరిమిట్ల బ్రహ్మయ్య ,బికం శేషయ్య, రావూరి హనుమంతు ,చంబేటి ప్రభాకర్ ,చంబేడి మాల్యాద్రి మరియు కార్యకర్తల అభిమానులు పాల్గొన సంబరాలు జరుపుకున్నారు